గైనిక్ వైద్యులు శోభారాణిపై చర్యలకు కలెక్టర్ ఆదేశం

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: జిల్లా ఎన్టీఆర్ ఆసుపత్రి ప్రసూతి విభాగంలో ప్రసవానికి వచ్చిన గర్భిణీలు వద్ద నుంచి సాధారణ డెలివరీకి మూడు వేలు, సిజేరియన్ డెలివరీ ఆరు వేలు వసూలు చేస్తున్న ఆరోపణలు, వివిధ పత్రికల్లో, మీడియాలో వచ్చిన కథనాలతో స్పందించిన కలెక్టర్ విజయ్ కృష్ణన్ శనివారం ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రసూతి వార్డులో చికిత్స నిమిత్తం డబ్బులు వసూలు చేస్తున్నారనే పిర్యాదుతో జిల్లా కలెక్టరు ఆకస్మిక తనిఖీ చేసి, విచారణ చేపట్టారు. ఆసుపత్రిలో రోగులు, ప్రసూతి వార్డులో బాలింతలతో జిల్లా కలెక్టరు నేరుగా మాట్లాడారు. ఆసుపత్రి సిబ్బందిని విచారించారు. విచారణ అనంతరం గైనిక్ వార్డులో విధులు నిర్వహిస్తూ ఆరోపణలు ఎదుర్కొంటున్న డా. సిహెచ్. శోభాదేవి పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని మెడికల్ సూపరింటెండెంటు , ఇంచార్జి డిసిహెచ్ఎస్ ఎస్. శ్రీనివాసరావును జిల్లా కలెక్టరు ఆదేశించారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఓటు హక్కు వజ్రాయుధం

కలెక్టర్ విజయ క్రిష్ణన్

18 సంవత్సరాల నుండి యువత ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: 15వ జాతీయ ఓటర్ల దినోత్సవంను పురస్కరించు కొని శనివారం జిల్లా కేంద్రంలో గల ఎన్టిఆర్ స్టేడియం నుండి గుండాల కూడలి ఎస్.ఆర్. శంకరణ్ సమావేశ మందిరం వరకు తప్పిట గుళ్ళు, గిరిజన నృత్యం దింసా, కోలాటం తో సాగిన భారీ ర్యాలీ ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ వీరితో పాటు జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, డి.ఆర్.ఓ. ఎట్కు .సూర్యనారాయణ రావు, అనకాపల్లి ఆర్.డి.ఓ. షేక్ ఆయిషా,అనకాపల్లి జి వి ఎం సి జోనల్ కమిషనర్,అనకాపల్లి తహసిల్దార్ బి. విజయ కుమార్, యువ ఓటర్లు, పెద్ద ఎత్తున సంయుక్త పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం అనకాపల్లి స్థానిక గుండాల కూడలి ఎస్ ఆర్.శంకరణ్ సమావేశ మందిరంలో ముందుగా ముఖ్య అతిధి డి.ఎస్.ఎన్.ఎల్. యూనివర్సిటీ ఉప కులపతి సూర్య ప్రకాష్ రావు,జాయింట్ కలెక్టర్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి "జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశం లో జిల్లా అధికారులు, యువ ఓటర్లు సీనియర్ సిటిజన్లు, పి డబ్ల్యూ డి ఓటర్లు, విద్యార్థులు, సిబ్బందితో డి ఆర్ ఓ వై. సత్యనారాయణ రావు ఓటరు ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, 18 సంవత్సరాల నుండి యువతీ యువకులందరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని,ఓటు హక్కు కు ఉన్న విలువ ను ఓటర్లు తెలుసుకొని వారి అమూల్య మైన ఓటు హక్కు ను వినియోగించుకోవాలన్నరు , ఓటు ప్రాధాన్యత గురించి ప్రతి ఒక్కరికి తెలియజే యాల్సిన అవసరం ఉందని, ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోవా లని ఆమె కోరారు. ఓటుహక్కుపై అవగాహన కల్పించాలని, ఓటు హక్కు ద్వారా సమర్థ వంతమైన పాలనను ఏర్పాటు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. 2011 సం. లో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగిందని, ఈ సంవత్సరం 15 వజాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు,ఓటరు నమోదు కార్యక్రమం ప్రతి సంవత్సరం జనవరి 1, ఏప్రిల్, 1, జూలై, 1, అక్టోబరు 1న జరుగుతుందని చెప్పారు. ఓటరు నమోదు కార్యక్రమం బి.ఎల్.ఓ.ల ద్వారా కానీ సంబంధిత తహశీల్దారు కార్యాలయం లో గానీ, స్థానిక అంగన్వాడీ కార్యకర్తలు ద్వారా గానీ, డైరెక్ట్ గా %అజంజూ.అఅ% వెబ్ సైట్ లో గానీ ఓటరు హెల్ప్ లైన్ యాప్ ద్వారా గానీ, కలెక్టరేట్ లో ఉన్న 1950 కాల్ సెంటర్ ద్వారా గానీ ఫారం-6ఎ ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి మాట్లాడుతూ మాట్లాడుతూ గతంలో మండల స్థాయి అధికారులు ఓటు హక్కులు నమోదు చేసే వారని, ప్రస్తుతం టెక్నాలజీ పెరిగి సెల్ ఫోన్లో, ఆన్లైన్లో, మండల తాసిల్దార్ కార్యాలయాల్లో ఓటు హక్కు నమోదు చేసుకునే విధంగా ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందని తెలిపారు. నిజమైన ఓటు వేసి, మంచి నాయకులను ఎన్నుకోవాలని ఆమె తెలిపారు. ముఖ్య అతిధి అయిన డి.ఎస్.ఎన్.ఎల్.యూనివర్సిటీ ఉప కులపతి ఆచార్యులు సూర్య ప్రకాష్ రావు మాట్లాడుతూ భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు అత్యంత కీలక భూమిక పోషిస్తాయని ప్రజా స్వామ్యానికి పునాది ఓటు హక్కు అన్నారు. ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే ప్రతి వ్యక్తి ఎలాంటి బేద భావాలు లేకుండా ఓటు

హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. దేశ భవిష్యత్తు ను నిర్ణయించేది ఓటరు మాత్రమే అని అన్నారు. ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియ జేసేందుకు పౌరుల బాధ్యతలను గుర్తు చేసి వారిలో స్ఫూర్తిని నింపేందుకు ప్రతి సంవత్సరం జనవరి 25వ తేదీన ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామనీ అన్నారు. అనంతరం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జిల్లాలో వివిధ కళాశాలల్లో, పాఠశాలల్లో నిర్వహించి న వ్యాసరచన, వక్తృత్వ, రంగవల్లుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు జ్ఞాపికలు, ప్రశంస పత్రాలు కలెక్టర్ అందజేశారు అనంతరం పి.డబ్ల్యూ.డి, ఓటర్లును, సీనియర్ సిటిజన్ ఓటర్లను, కలెక్టర్ సన్మానించారు. యువ ఓటర్లకు ఎపిక్ కార్డులను అందజేశారు. తొలుత ఎస్.ఆర్. శంకరణ్ సమావేశ మందిరం వద్ద ఏర్పాటు చేసిన ఓటరు నమోదు, నమూనా వాటర్ నమోదు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. సెల్ఫీ పాయింట్ వద్ద జాయింట్ కలెక్టర్ మరియు ఆర్డీవో తో కలిసి ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వై.సత్యనారాయణ రావు, అనకాపల్లి రెవిన్యూ డివిజనల్ అధికారి షేక్ ఆయిషా, అనకాపల్లి తహసీల్దార్, వివిధ శాఖల అధికారులు, రెవెన్యూ సిబ్బంది, యువ ఓటర్లు, పెద్ద ఎత్తున సంయుక్త పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు

ఎనిమిది ద్విచక్రవాహనాలు స్వాధీనం : ఇద్దరు వ్యక్తులు అరెస్టు

విశాలాంధ్ర-యస్. రాయవరం : ద్విచక్ర వాహనాలను దొంగతనం చేసే ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు నర్సీపట్నం డి.ఎస్.పి పోతిరెడ్డి శ్రీనివాసరావు వెల్లడించారు. శనివారం అడ్డు రోడ్డు లో ఉన్న నక్కపల్లి సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇటీవల అడ్డరోడ్డు పరిసర ప్రాంతాల్లో తమ సిబ్బంది వాహనాలను తనిఖీ చేసే సమయంలో సరైన రికార్డులు లేని రెండు వాహనాలను గుర్తించారు. ద్విచక్ర వాహనాలు తీసుకొచ్చిన తిమ్మాపురం గ్రామానికి చెందిన సిహెచ్. దుర్గాప్రసాద్, అల్లూరి సీతారామరాజు జిల్లా దారకొండకు చెందిన గుంటు కొమ్ములు అదుపులోకి తీసుకొని విచారణ చేయగా వారితో పాటు మరో ఇద్దరు వ్యక్తులు కలిసి వాహనాలను దొంగతనం చేస్తున్నట్లు వెల్లడయ్యిందన్నారు. అందులో విజయవాడకు చెందిన సత్తార్ బేక్, అలాగే ఇటీవల నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి కేసులోని దొరికిన బషీర్ అనే వ్యక్తులతో కలిసి దొంగతనం చేయడం ఈ వాహనాలతో ఏజెన్సీకి వెళ్లి గంజాయిని కొనుగోలు చేసి రవాణాకు ఉపయోగిస్తున్నారని అన్నారు. రికవరీ చేసిన ఈ వాహనాలు వివిధ జిల్లాలో దొంగలించినట్లు కేసులు నమోదు అయ్యి ఉన్నాయని తెలిపారు. ఈ కేసు చేదించడంలో సీఐ ఎల్. రామకృష్ణ, ఎస్సై ఏ .విభూషణరావు, సిబ్బందిని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తో పాటు తాను కూడా అభినందిస్తున్నట్లు అన్నారు. ప్రస్తుతం ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరుస్తున్నామని చెప్పారు.

విద్యార్థులకు బహుమతులు పంపిణీ

విశాలాంధ్ర-పాయకరావుపేట : జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీల నందు గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి జి.వి. లక్ష్మి, ఎంపీడీవో జయప్రకాశరావు, ఈవోపీఆర్డి చంద్రశేఖర రావు, మండల విద్యాశాఖ అధికారులు కే.ఎస్.గాంధీ, రమేష్ బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని గౌరవించి, అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

విశాలాంధ్ర -కేకోటపాడు : రాజ్యాంగాన్ని గౌరవించి అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తున్న బిజెపిని ప్రజలందరూ బలపరచాలని సంవిధాన్ గౌరవ్ అభియాన్ జిల్లా కమిటీ సభ్యులు గొట్టివాడ సామ్రాట్ కుమార్ పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ అమలు దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మండల కేంద్రం కే కోటపాడు రెల్లి పేటలో బిజెపి ఆధ్వర్యంలో సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమం జరిగింది. మండల పార్టీ అధ్యక్షురాలు పైల అమ్మాజీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ చల్లా సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందరికీ ఆదర్శనీయుడని ఆయనను భారతీయులందరూ గుర్తించుకొని ఆయన ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు భూపతి అప్పారావు మాడుగుల నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి మేడపురెడ్డి శ్రీనివాస్ బిజెపి నాయకులు గొర్లి సత్య ప్రసాద్ ఆకాష్ కుమార్, రెడ్డి రాము నాయుడు దళిత నాయకులు భూపతి అప్పలరాజు నారాయణ నూకరాజు లక్ష్మి చొక్కాకుల లక్ష్మి స్థానిక బిజెపి నాయకులు శరగడం సన్యాసినాయుడు బండారు సత్యనారాయణ పాత్రుడు సిరపరుపు శివ ఇమంది సన్యాసిరావు జనసేన యువ నాయకుడు భూపతి గణేష్ రెల్లిపేట మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఓటు హక్కే వజ్రాయుధం- ఎంపీపీ సూర్యకుమారి

విశాలాంధ్ర-సబ్బవరం: ప్రజాస్వామ్యం లో ఓటు హక్కే వజ్రాయుధమని, దేశ భవిష్యత్తు ఓటర్ల చేతుల్లో ఉన్నందని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకొని సక్రమంగా వినియోగించుకోవాలని స్థానిక ఎంపీపీ బోకం సూర్యకుమారి అన్నారు. మండలంలోని జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఎంపీడీవో పి. పద్మజ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమం లో ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆమె ఓటర్ల దినోత్సవ ర్యాలీ లో పాల్గొని స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించి మానహారంగా ఏర్పడి ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరికి ఓటర్ నమోదు చేయించి, ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. అంతకు ముందు ఎంపీడీఓ పి.పద్మజ మాట్లాడుతూ ఓటు ను అమ్మరాదని కొనరాదని అన్నారు. కార్యక్రమంలో ఈ ఓఆర్డి చైతన్య, డిప్యూటీ తాసిల్దార్ సిహెచ్ అప్పారావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వీరయ్య, మండల వ్యవసాయ అధికారి పోతల సత్యనారాయణ, ఎంఈఓలు ఎస్ లక్ష్మణరావు, రవీంద్రబాబు, ఏవో శివరామ ప్రసాద్ నారాయణ, మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది ,పలు శాఖల అధికారులు, సచివాలయం సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఫార్మాసిటీలో కార్మికుడి మృతి

విశాలాంధ్ర-పరవాడ: జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మాసిటీలోని విష్ణు కెమికల్ పరిశ్రమలో శనివారం ఓ కార్మికుడు మృతి చెందాడు. కంపెనీ కన్వేయర్ బెల్ట్‌పై పడి ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన చెందిన కాంట్రాక్ట్ కార్మికుడు రాజ్ వీర్(20) మృతి చెందాడు. కాగా ఈ మృతిపై సమగ్ర విచారణ చేయాలని ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. విశాఖ కేజీహెచ్‌లోని మార్చురీలో ఉంచిన మృతదేహాన్ని పరిశీలించిన అనంతరం గనిశెట్టి ఓపత్రికా ప్రకటన విడుదల చేసారు. ఫార్మా పరిశ్రమల్లో జరుగుతున్న వరుస ప్రమాదాలు భయాందోళనకు గురిచేస్తున్నాయన్నారు. కార్మికులు తమ ప్రాణాలను అరిచేతులలో పెట్టుకుని విధులు నిర్వహించాల్సిన పరిస్థితి ఉందన్నారు. మృతి చెందిన రాజ్‌వీర్ కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని గనిశెట్టి డిమాండ్ చేశారు.

ఓటు హక్కు మన సర్వహక్కు

విశాలాంధ్ర నాతవరం: ఓటు హక్కు అనేది మనకున్న సర్వహక్కుగా భావిం చాలని నాతవరం మండల బిజెపి అధ్యక్షుడు సబ్బి కుమారస్వామి అన్నారు. శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జిల్లేడు పూడి గ్రామం పిల్లలకు ముగ్గుల పోటీ నిర్వహించి అనంతరం మాట్లాడుతూ, అవినీతి రహిత పాలన కోసం ప్రజా నాయకులను ఎన్నుకోవాలని, అది కేవలం ఓటు హక్కు ద్వారా మాత్రమే జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అప్పలనాయుడు, పంచాయతీ సెక్రెటరీ కె. వెంకటేశ్వర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పాయకరావుపేటలో ర్యాలీ



విశాలాంధ్ర-పాయకరావుపేట : జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా పాయకరావుపేట పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. జాతీయ రహదారి నర్సీపట్నం జంక్షన్ వద్ద మానవహారం నిర్వహించారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకుని ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గూటూరు శ్రీనివాసరావు, తహసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో జయప్రకాశరావు, ఎంఈఓ కే. ఎస్. గాంధీ, డిప్యూటీ తహసిల్దార్ రాజేంద్రప్రసాద్, ఆర్.ఐ. త్రినాథ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ జిల్లా ప్రథమ మహాసభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-అనకాపల్లి: ఈనెల 30 న అఖిల భారత యువజన సమాఖ్యట ఏఐవైఎఫ్ ఈ జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వియ్యపురాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఐదేళ్ల నుంచి ఒక నోటిఫికేషన్ కూడా లేకుండా అసహనానికి గురైన యువతకు అధికారంలోకి రాకముందు కూటమి ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను విన్న యువతీ యువకులు పెద్ద ఎత్తిన కూటమి ప్రభుత్వానికి ఓట్లు వేసి గెలిపించాలని అన్నారు. మొదటి సంతకం డీఎస్సీ కి అంతే కూటమి విజయానికై జై కొట్టారు అయినా 8 నెలల కావస్తున్న కాలయాపనే చేస్తున్నారు తప్ప ఉద్యోగాల ఊసే ఎత్తలేదు అన్నారు. నిరుద్యోగ ఆశలపై చంద్రబాబు నీళ్ల చల్లారని జాబు అయినా ఇవ్వండి జైల్లోనైనా పెట్టండి అనే నినాదంతో యువత ఆగ్రహించే రోజులు వచ్చేసాయని గుర్తుపెట్టు కోవాలని అన్నారు. ఇప్పటికైనా అధికారంలో ఉన్న కూటమి పార్టీలు కళ్ళు తెరిచే మెగా డీఎస్సీ తో పాటు వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . లేనిపక్షంలో అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో భవిష్యత్తులో యువతీ యువకులను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

వైభవంగా ప్రారంభమైన గవరపాలెం గౌరమ్మ సంబరం

విశాలాంధ్ర-అనకాపల్లి: ఉత్తరాంధ్రలో ప్రసిద్ధి చెందిన అనకాపల్లి గవరపాలెం శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవం శనివారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. తెల్లవారుజామున అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి కుంకుమ పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకున్న. ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ జూనియర్ డివిజన్ ఎస్ ధర్మారావు, ప్రిన్సిపాల్ సివిల్ జడ్జ్ జూనియర్ ఎడిషన్ రమేష్ , విజయలక్ష్మి నూకంబిక దేవస్థానం తరపున అమ్మవారికి సారి సమర్పించిన మాజీ మంత్రి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, ఉత్సవాలను ప్రారంభించిన ఏపీ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవిందు సత్యనారాయణ, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, జనసేన పార్టీ నాయకులు బీమరశెట్టి రామకృష్ణ (రామ్కి), టిడిపి రాష్ట్ర కార్యవర్గాహన కార్యదర్శి దాడి రత్నాకర్, డి.ఎస్.వి శ్రావణి,మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు, కార్పొరేటర్ మంధు శెట్టి చిన్న తల్లి నీలబాబు,వీరిని ఉత్సవ కమిటీ చైర్మన్ కొణతాల సంతోష అప్పారావు నాయుడు ఘనంగా సత్కరించి అమ్మవారి చిత్రపటాలను బహుకరించారు.. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే కళాకారుల ప్రదర్శించిన నేలవేషాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో కార్యదర్శి కొణతాల శ్రీనువాసరావు,కోశాధికారి కొణతాల నూకమహలక్ష్మినాయ్డు, కొణతాల మురళీకృష్ణ, పివి రమణ, దాడి కృష్ణ, కొణతాల కృష్ణంరాజు, కొణతాల వెంకట వరప్రసాద్, ఆలయప్రతినిధులు పెంటకోట వెంకట సత్యనారాయణ, మద్దాల శంకర్రావు, సూరిశెట్టి నర్సింగరావు పైసా, కోరుబిల్లి సత్యనారాయణ,పెంటకోట సన్యాశినాయ్డు. మద్దాల ఓంశివ, పాలిమేర అచ్చియ్యనాయ్డు, మద్దాల చిరంజీవి,పాలిమేర రవి,ఎమ్.ఎల్వీ ప్రసాద్, పెంటకోట తౌదుబాబు,గండేవల్లి మురళి, కాంద్రేగుల విశ్వేశ్వరరావు,ఆడారి శోభన్ తదితరులు పాల్గొన్నారు. కాగా ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన నేలవేషాలు, సంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా హాజరైన భక్తులను ఆకట్టుకున్నాయి.

ప్రజాప్రతినిధుల మధ్య ప్రోటోకాల్ రగడ

విశాలాంధ్ర-కోటవురట్ల: ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమాల ప్రారంభోత్సవాలకు వైకాపాకు చెందిన ప్రజా ప్రతినిధులను ఆహ్వానించకపోవడంపై జడ్పిటిసి ఉమాదేవి తెదేపా ప్రజాప్రతినిధుల మధ్య వాదోప వాదనలు జరిగాయి. శనివారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ అప్పలనాయుడు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో అంశాలవారీగా చర్చ కొనసాగుతుండగా జడ్పిటిసి ఉమాదేవి కల్పించుకుని సంక్షేమ పథకాలు అమలులో వైకాపాకు చెందిన ప్రజాప్రతినిధులను ఆహ్వానించడం లేదని అధికారులను ప్రశ్నించారు. దీంతో తెదేపాకు చెందిన ప్రజాప్రతినిధులు పోడియం వద్దకు చేరుకొని గత వైకాపా ప్రభుత్వం హాయంలో తెదేపా ప్రజా ప్రతినిధులకు జరిగిన అవమానాలను సభలో లేవనెత్తారు. గత వైకాపా ప్రభుత్వం తెదేపా ప్రజా ప్రతినిధులకు ఎటువంటి సమాచారం ఇచ్చేవారు కాదని అప్పుడు ప్రోటోకాల్ అమలపై ఎందుకు ప్రశ్నించలేదని జెడ్పిటిసి ఉమాదేవితో వాదనలకు దిగారు. దీంతో సభలో కొంత గందరగోళం నెలకొంది. వైకాపా తెదేపా ప్రజాప్రతినిధుల పోడియం వద్దకు చేరుకోవడంతో వారి మధ్య రగడ జరిగింది. ఇరువురు ప్రజాప్రతినిధుల మధ్య అరుపులు కేకలుతో సభలో కొంతసేపు అలజడి కొనసాగింది. అనంతరం ఆర్డబ్ల్యూఎస్ శాఖ ద్వారా గ్రామాల్లో అమలు చేస్తున్న జల జీవన్ మిషన్ పనులు అసంపూర్తిగా ఉండడంపై ప్రజా ప్రతినిధులు అసంతృప్తి వ్యక్తం చేశారు. కొన్ని గ్రామాలకు నేటికి తాగునీటి సదుపాయం పూర్తిస్థాయిలో చేపట్టలేదని సి సిరోడ్లు మరమ్మత్తులు జరగలేదని బికేపల్లి సర్పంచ్ పెట్ల రాంబాబు సభలో ప్రశ్నించారు వ్యవసాయం, వెలుగు, రెవిన్యూ, ఇరిగేషన్, విద్య, వైద్యం, ఆరోగ్యం, శిశు సంక్షేమం, పశుసంవర్ధక శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, రెవిన్యూ, ఉపాధి హామీ, గృహ నిర్మాణం, పంచాయతీ రాజ్, శాఖల వనితీరుపై సభలో చర్చించారు, ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దత్తుడుసీతబాబురాజు, సుజాత, ఎంపీడీవో కాశీ విశ్వనాధ రావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాస్, పంచాయతి రాజ్ ఏఈ వర్మ, హౌసింగ్ ఏఈ వరప్రసాద్, ఎంపిటిసిలు, సర్పంచులు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

ఆహార భద్రతా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

ఐద్వా ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

విశాలాంధ్ర-రాంబిల్లి : మండల కేంద్రమైన రాంబిల్లిలో శనివారం అఖిలభారత మహిళా సంఘం, ఐద్వా ఆధ్వర్యంలో ఆహార భద్రత చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, ప్రజా పంపిణీ వ్యవస్థ రేషన్ డిపోల ద్వారా నాణ్యమైన బియ్యం, 16 రకాల నిత్యావసర వస్తువులు ప్రజలకు అందించాలని, రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు అదుపు చేయాలని, ప్రజల మీద ధరలు భారాలు తగ్గించాలని, ఐద్వా జిల్లా అధ్యక్షులు ఈ.మాణిక్యం రాంబిల్లి మండల కార్యదర్శి, చందక మంగతాయారు, జిల్లా నాయకులు, ఆర్ లక్ష్మి ఆధ్వర్యంలో రాంబిల్లిలో ప్రజలతో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు.

ఓటు వజ్రాయుధం : స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనిత

విశాలాంధ్ర -వి.మాడుగుల: ఓటు వజ్రాయుధమని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్‌డి.అనిత అన్నారు. శనివారం మాడుగుల బస్టాండ్ ఆవరణలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. అనంతరం డిప్యూటీ కలెక్టర్ మాట్లాడుతూ 18 ఏళ్ల నిండిన ప్రతీ ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలన్నారు. ఓటు హక్కుపై అందరు అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమాదేవి, ఎంపిడిఓ కొంకి అప్పారావు, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ ఎం.రాజా, డిప్యూటీ తహశీల్దార్ డి.లక్ష్మయ్య, విద్యార్డులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో జాతీయ ఓటర్ల దినోత్సవం

విశాలాంధ్ర -యస్. రాయవరం :మండలంలో పలు గ్రామాల్లో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. శనివారం మండల కేంద్రం ఎస్. రాయవరం గ్రామంలో వినయ్ జూనియర్ కాలేజ్ లో ఓటు హక్కు పై విద్యార్థులకు తహసిల్దార్ జె. రమేష్ బాబు అవగాహన కల్పించారు .గుర్రాజుపేట మండల పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు కర్రీ ధర్మారావు ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వినయ్ కాలేజ్ కరస్పాండెంట్ బత్తుల వాసు, వీఆర్వో లు నూకరాజు, గోపి తదితరులు పాల్గొన్నారు.

అంకుపాలెం లో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

విశాలాంధ్ర-చోడవరం: అనకాపల్లి జిల్లా చోడ వరం మండలం అంకు పాలెంలో నిర్వహిస్తున్న శ్రీ దుర్గా మాత జాతర సందర్భంగా 71వ రాష్ట్రస్థాయి సీనియర్ స్త్రీ, పురుషుల కబడ్డీ పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. విశాఖ జనసేన ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్ ఈ పోటీలను ప్రారంభించారు. మూడు రోజులపాటు నిర్వహించే కబడ్డీ పోటీల్లో 13 జిల్లాల నుంచి స్త్రీ, పురుష టీములు హాజరయ్యాయి. కబడ్డీ జట్టు టీం ర్యాలీ ను చోడవరం స్వయంభు విఘ్నేశ్వర స్వామి దేవస్థానం నుండి విశాఖ ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ జట్టు టీం కోచ్ అంకుపాలెం గ్రామస్తులు సర్పంచ్ నాగులపల్లి చందు రాంబాబు, శరగడం సిమ్మి నాయుడు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ గౌరీ పరమేశ్వరుల ఉత్సవ గోడ పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే సుందరపు

విశాలాంధ్ర-మునగపాక: మేజర్ పంచాయతీ మునగపాకలో శ్రీశ్రీశ్రీ గౌరీ పరమేశ్వరులు అమ్మవారి మహోత్సవ ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.మునగపాక గ్రామంలో శనివారం ఉదయం 5 గంటలా నుండి ఆలయ అర్చకులచే అభిషేకములు, నైవేద్య ములతో అత్యంత వైభోపేతంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎంపీపీ మళ్ల జయలక్ష్మి,జనసేన మండల పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం,మండల బీజేపీ అధ్యక్షులు మళ్ల కాశేశ్వరరావు, ఉత్సవ కమిటీ చైర్మన్ పెంటకోట ఆదినారాయణ,సెక్రెటరీ ఆడారి అప్పలనాయుడు,క్యాషియర్ పొలిమేర కృష్ణ,దాడి ముసలి నాయుడు,సూరిశెట్టి కన్నారావు,హై స్కూల్ చైర్మన్ ఆడారి సూర్యచంద్రరావు,జనసేన గ్రామ శాఖ అధ్యక్షులు సూరిశెట్టి అప్పలనాయుడు,కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-రోలుగుంట : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసే ఏ కార్యకర్తను, వాళ్ళ కుటుంబాలను పార్టీ విడిచిపెట్టదని వైఎస్ఆర్ సేవా సంఘం అధ్యక్షుడు గుర్రం కొండబాబు అన్నారు. శనివారం వైఎస్ఆర్ సేవ సంఘం ఆధ్వర్యంలో రోలుగుంట మండలం గుండుబాడు పంచాయతీ గుర్రాలపాలెం గ్రామంలో మరణించిన కార్యకర్త గుర్రం చింతల్లి ఇద్దరు కుమారులను పరామర్శించి, వారికి రూ.3 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవా సంఘం ఉపఅధ్యక్షుడు డివి చలపతిరావు, ఎంపీటీసీ గుర్రం లోవరాజు, స్కూల్ చైర్మన్ దేవర తాతబాబు, నీటి సంఘం వైస్ ఛైర్మన్ గుర్రం సురేంద్ర, నాయకులు ధర్మారావు, రాము, అర్జున పాల్గొన్నారు.

అంబేద్కర్ కి ఘన నివాళి

విశాలాంధ్ర -మాకవరపాలెం:శనివారం అంబేద్కర్ రాజ్యాంగానికి 75 సంవత్స రాలు పూర్తయిన సందర్భంగా ఈరోజు మాకవర పాలెం మండలం బీజేపీనాయకులు అంబేద్కర్‌కి నివాళు లర్పించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బూత్ కమిటీ సభ్యులు అడిగర్ల రాంబాబు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పీల్లా బాబురావు, వెలగా సత్యనారాయణ వెంకటేష్,ఆర్ జమీల్ ,లీగల్ సెల్ చుక్కల శ్రీనివాసురావు జే కె రాజు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు

విశాలంధ్ర- అచ్యుతాపురం: మండలంలో వెదురువాడ గ్రామంలో మరిడిమాంబ అమ్మవారి మహోత్సవం సందర్భంగా శనివారం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ప్రారంభించారు . అనంతరం ఎమ్మెల్యే క్రీడాకారులుతో కలిసి అరగంట పాటు సరదాగా ఆడారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొయ్య శ్రీనివాస్ , వైస్ సర్పంచ్ బుద్ధరాజ రాజేష్ వర్మ , మాజీ ఎంపీటీసీ శీర శ్రీనివాస్ , టిడిపి సీనియర్ నాయకులు కొయ్య మహాలక్ష్మినాయుడు , ఐటీడీపి కిల్లాడి బాబూజీ , క్రీడాకారులు , కూటమి నాయకులు తదిరులు పాల్గొన్నారు .

పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు- దేవర అప్పారావు

విశాలాంధ్ర బుచ్చయ్యపేట : మండలంలోని కేపీ అగ్రహారంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని మండల ఎంపీటీసీలు ఫోరం అధ్యక్షులు దేవర అప్పారావు ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించారు, కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గోపిశెట్టి శ్రీను, డాక్టర్లు ఉమామహేశ్వరి, సత్యనారాయణ, మరియు ఈ కార్యక్రమానికి హాజరైన ఉప సర్పంచ్ దేవర ముసలి నాయుడు, కూటమి సీనియర్ నాయకులు అద్దూరి శ్రీను, పాల సంగ అధ్యక్షులు తూరుబిల్లి కాసు, నీటి సంఘం వైస్ చైర్మన్ అద్దిపిల్లి గోవిందా, మాజీ పాల సంగ అధ్యక్షులు వియ్యపు తాతబాబు,2 వార్డ్ మెంబర్ కంగారుపు రమణప్పారావు, గోపిశెట్టి రమణ, తాటికొండ నాగేషు,%+%. నాయుడు. గోపిశెట్టి నూకరాజు, సుంకర అప్పారావు, గోపిశెట్టి భాష, %ూ% మాణిక్యం, %ు% అప్పారావు, మరియు గ్రామ ప్రజలు హాజరయ్యారు.

విశాలాంధ్ర ➤ అనకాపల్లి
పేజి : 2
ఆదివారం 26, జనవరి 2025

మద్యం విధానాల్లో సి.ఎం.చంద్రబాబు నిబంధనలకు నీళ్లు...

గ్రామాల్లో జోరందుకున్న మద్యం గొలుసు దుకాణాలు...

కూటమి నేతలు అండదండలతో పంచాయతీల్లో వేలం పాటలు

విశాలాంధ్ర–చోడవరం: నూతన మద్యం విధానాలపై సీఎం చంద్రబాబు నాయుడు నిబంధనలకు ప్రభుత్వ ఎక్సైజ్ ప్రొహిబిషన్ అధికారులు కూటమి నేతలు నీళ్లు వదులుతున్నారు. చోడవరం ప్రొహిబిషన్ %ఎ% ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గ్రామాల్లో మద్యం బెల్టు దుకాణాలు జోరందుకున్నాయి. కూటమి నేతల దండా, అధికారుల ప్రోత్సాహంతో పంచాయతీల్లో మద్యం గొలుసు దుకాణాలకు బహిరంగంగా వేలం పాటలు నిర్వహించారు. వేలం పాటలో లక్షలాది రూపాయలు పంచాయతీ, రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారులకు అప్పజెప్పిన వేలం దారులు మద్యం గొలుసు దుకాణాలు పాడుకున్నారు. గొలుసు దుకాణాల్లో 24/7 మద్యం ఏరులై పారుతోంది. సి.ఎం. నిబంధనల బ్రేక్ చేసి మరీ రికార్డుస్థాయిలో గొలుసు దుకాణాల్లో మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. గొలుసు దుకాణాలపై ఉన్నతాధికారుల దృష్టి పడకుండా ఉండేందుకు అడపాదడపా దాడులతో అమాయకులపై కేసులు బనాయించి ఎక్సైజ్ పోలీస్ అధికారులు చేతులు దులుపుకుంటున్నారని ప్రజా, మహిళ సంఘాలు ఆరోపిస్తున్నాయి. గొలుసు దుకాణాలు పై దాడులు నుండి తప్పించుకునేందుకు ప్రజా ప్రతినిధులకు, డిపార్ట్మెంట్ కు (పోలీస్, ప్రొహిబిషన్ %ఎ% ఎక్సైజ్ తదితర) భారీ లంచాలు సమర్పించుకోవలసి వస్తోందని మద్యం గొలుసు దుకాణదారులు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో గొలుసు దుకాణాలు వలన రాత్రి, పగలు తేడా లేకుండా మందుబాబులు విచ్చలవిడి తనం అయిపోయిందని మహిళలు, స్థానికులు ఆరోపిస్తున్నారు. గొలుసు దుకాణాల్లో మద్యం లభిస్తుండడంతో విచ్చలవిడితనంతో బాటు గంజాయి, సిగరెట్లు తాగడంతో యువత ఎక్కువగా అసాంఘిక కార్యకలాపాలకు ఆకర్షితులై భావి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని సీనియర్లు ఆందోళన చెందుతున్నారు. జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే గ్రామాల్లో మద్యం గొలుసు దుకాణాలు అరికట్టి, స్వేచ్ఛాయుత ప్రజా జీవనానికి రక్షణ కల్పించాలని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా సమితి సభ్యుడు ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు, ప్రజా మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

అనధికార మైనింగ్.. నెలకు రూ.3 కోట్లు వసూలు!

విశాలాంధ్ర–రోలుగుంట: మండలంలో చేపడుతున్న అధికార, అనధికార మైనింగ్ ద్వారా ప్రతీ రోజూ పదుల సంఖ్యలో లారీల నుంచి కంకర తరలివెలుతోంది. ఇక స్థానిక అవసరాలకు ట్రాక్టర్ల ద్వారా కూడా తరలిస్తున్నారు. గుర్తింపు ఉన్న క్వారీల నుంచి తరలిస్తున్న వాటికి సీనరేజీ కింద ప్రభుత్వం ప్రతీ టన్నుకు రూ. 250 వసూలు చేస్తున్నారు. పక్క నియోజకవర్గానికి చెందిన నేతలు పేరుతో 'ఏపీ' ట్యాక్స్ గా అధికారికంగా ఈ మొత్తాన్ని వసూలు చేస్తుండడం గమనార్హం. అంటే ఇక్కడ ప్రతీ రోజూ రూ.10 లక్షలు.. నెలకు రూ.3 కోట్ల మేర వసూలు చేస్తున్నారు. నిబంధనల మేరకు ఒక్కో లారీ నుంచి 20 టన్నుల కంకరను తరలించాల్సి ఉంది.. 30 టన్నుల వరకు తరలిస్తున్నారు. తద్వారా ఒక్కో టన్నుకు అదనంగా రూ. 250 చెల్లించి.. అధిక లోడును తీసుకెళ్లేందుకు టిప్పరు యాజమాన్యాలకు పలువురు నేతలు అనుమతిస్తున్నారు. ఇక్కడి నుంచి తరలించే ఏ వాహనాన్ని కూడా అటు మైనింగ్ అధికారులు కానీ.. ఇటు రవాణాశాఖ అధికారులు కానీ ఆపేందుకు సాహసించడం లేదు. అధిక లోడుకు అదనంగా చెల్లిస్తుండటంతో సదరు టిప్పరు యజమానులు కూడా రూ.250 మొత్తాన్ని చెల్లిస్తున్నట్లు తెలుస్తోంది. ట్రాక్టర్ యజమానులు కూడా టన్నుకు రూ.250 చొప్పున చెల్లించి అదనపు లోడును తీసుకెళుతున్నారు.

గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

విశాలాంధ్ర–అచ్యుతాపురం: గ్రామాల అభివృద్ధిలో పరిశ్రమ యాజమాన్యాలు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు . శనివారం మండలంలో దోసూరు గ్రామంలో ఏషియన్ పెయింట్స్ సీఎస్ఆర్ నిధులతో నీటి వనరుల పునరుద్ధరణ పథకంలో భాగంగా కుడి చెరువులో పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు . (పని పూర్తి సంవత్సరం 2023–24, ప్రాజెక్ట్ విలువ 29 లక్షలతో) . ఈ కార్యక్రమంలో ఏషియన్ పెయింట్స్ ప్రతినిధులు , అధికారులు . కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు . .

పలు గ్రామాలలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు

విశాలాంధ్ర–నక్కపల్లి: మండలంలో వంగలి, ఇరువాడ గ్రామాల్లో శనివారం ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహించారు. వంగలి గ్రామంలో పశు ఆరోగ్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ ఆకుల శ్రీ హేమ గణేష్ ప్రారంభించారు. ఇరువాడ గ్రామంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ బలిరెడ్డి లక్ష్మి కనకరాజు ప్రారంభించారు. ఈ శిబిరాల్లో 25 పశువులకి వైద్య పరీక్షలు 31 పశువులకు గర్భకోశ వ్యాధులు చికిత్సలు, 21 పశువులకు చూడి తనిఖీలు, 68 గొడలకు నత్తల నివారణ మందులు వేసినట్లు అంతకాపల్లి పశు వైద్యాధికారి డాక్టర్ జి. అరుణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లు కర్రి అప్పారావు, గవర తులసి రాజు , రేసపూడి రమణ ,జెట్టి ముత్యాల నాయుడు, పొట్నూరు అప్పారావు, పశు వైద్యాధికారులు డా. ఎస్. స్వర్ణలత, డా. బి. సంధ్య, వెటర్నరీ అసిస్టెంట్ శివ, సంధ్య, వంగలి గోపాలమిత్ర సిహెచ్ అప్పలరాజు,పశు సంవర్ధక శాఖ సహాయకులు ఎం. శ్రీనివాస్, కె. వెంకటరావు, అప్పలరాజు, అరుణ, లక్ష్మణరావు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని గౌరవించి పనిచేస్తున్న బిజెపిని బలపరచండి

విశాలాంధ్ర–నక్కపల్లి: రాజ్యాంగాన్ని గౌరవించి అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తున్న బిజెపిని ప్రజలందరూ బలపరచాలని సంవిధాన్ గౌరవ్ అభియాన్ జిల్లా కమిటీ సభ్యులు గొట్టివాడ సామ్రాట్ కుమార్ పిలుపునిచ్చారు. మండలంలోని నక్కపల్లి మేజర్ పంచాయతీలోని గెడ్డం వారి వీధిలో సంవిధాన్ గౌరవ అభియాన్ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగం ఆమోదం పొంది 75 సంవత్సరాలు అయిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆదేశాలు మేరకు పెందుర్తి నియోజకవర్గం కో కన్వీనర్ రెడ్డి రామునాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సామ్రాట్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఆధారంగానే నేడు ప్రజాస్వామ్యంలో అనుభవిస్తున్న హక్కులు రాజకీయ పదవులు లభించాయని తెలిపారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందరికీ ఆదర్శనీయుడని ఆయనను భారతీయులందరూ గుర్తించుకొని ఆయన ఆశయాలను కొనసాగించాలని కోరారు. రాజ్యాంగం రక్షణ పేరుతో నకిలీ రాజ్యాంగం ప్రతులతో లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ దేశ సమగ్రతకు ఐక్యతకు విఘాతం కలిగిస్తున్నారని, విదేశ పర్యటనలో మన దేశాన్ని, మన రక్షణ సిబ్బందిని అవమానం చేస్తున్నాడని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో నక్కపల్లి మండలం అధికార ప్రతినిధి గొర్లి సత్యప్రసాద్, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు భూపతి అప్పారావు, నక్కపల్లి మండలం పార్టీ ఉపాధ్యక్షులు ఆకాష్ కుమార్, గెడ్డం సూరిబాబు, రమేష్, అయ్యప్ప, పేరునాయుడు, గొర్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం

విశాలాంధ్ర–పాయకరావుపేట : రాజ్యాంగం రచించబడి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బిజెపి కేంద్ర , రాష్ట్ర పార్టీ ఆదేశాలు మేరకు స్థానిక బిజెపి కార్యాలయంలో రాజ్యాంగ సంవిధాన్ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, భరతమాత ఫోటోలతో పాటు రాజ్యాంగం పుస్తకాన్ని ఒకే చోట ఉంచి పూలమాలలు వేశారు. దళిత నాయకులు, పిఎంకెకెవై రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ బొల్లవరపు రత్న భరత్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆచంట శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బిజెపి నాయకులు వేములు వెంకటేశ్వరరావు, కొనే రంగయ్య స్వామి, టెక్కలి శ్రీరామ్, కలిగట్ల మూల స్వామి, కార్యపూడి శివరామరాజు, దాసరి జగదీష్, పిల్లి రాంబాబు, నాగభూషణం, కొల్లాబత్తుల ప్రవీణ్, లీల కుమార్, ఆనంద్, యేసు, నవీన్, రాజు, వెంకటేష్, శ్రీను, సురేష్, అప్పారావు, నాగు తదితరులు పాల్గొన్నారు.

కేసుల నుంచి తప్పించుకోవడానికి సాయిరెడ్డి రాజీనామా డ్రామా

బుద్ధ నాగ జగదీశ్వరరావు

విశాలాంధ్ర–అనకాపల్లి: వైసీపీలో ఉన్నప్పుడు విజయసాయిరెడ్డి ఐదు సంవత్సరాలు కాలంలో ఉత్తరాంధ్రను అడ్డాగాతో ప్రజలు ఆస్తులను, ప్రభుత్వ భూములను, ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్చార్జ్ గా పాలన వ్యవహారాల్లో కనుసైగతో శాసించి శాఖలో మూడున్నర సంవత్సరాలు వైకాపా అంటే విజయసాయిరెడ్డి అన్నట్లుగా ఆయన హవా సాగించిన, ఇప్పుడు రాజీనామా డ్రామా తో చేసిన తప్పులు కప్పిపుచ్చుకోవడానికి కేసులు నుండి బయటపడడానికి హై డ్రామా నడుపుతున్నారని మాజీ శాసనమండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి విజయసాయి రెడ్డి పై విరుచుకుపడ్డారు. బిల్ ఏపీ పేరుతో 6116 ఎకరాలు సన్న కారు చిన్న రైతులు దళితులు బలహీనవర్గాల భూములను అధికార మదంతో రైతులను బెదిరించి భీమిలి, కాపులుప్పాడ, మధురవాడ, ఎండాడ, కొమ్మాది, పద్మనాభం, ఆనందపురం ప్రాంతాల్లో కీలకమైన భూములు అన్నింటిని రైతులను బెదిరించి కారు చౌకగా కొనుగోలు చేసి సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో రేట్లు ప్రకారం రైతులు నుండి కొనుగోలు చేసి 800 కోట్లు రూపాయలు దోచుకున్నారని నాగ జగదీష్ అన్నారు. భీమిలి భోగాపురం మధ్య ప్రతిపాదిత ఆరు వరుసల రహదారి అలైన్మెంట్ కు అనుకుని భీమిలి మండలం నేరెళ్లవలస, బీచ్ రోడ్డు విజయనగరం జిల్లా భోగాపురం విమానాశ్రయానికి సమీపంలో అనేకమైన భూములు కొనుగోలు చేశారని కూతురు అల్లుడికి చెందిన ఎల్.ఎల్.పి కంపెనీ పేరుమీద భారీగా రిజిస్ట్రేషన్లు చేసుకున్నారని, అక్కడ రైతులకు విక్రయించడానికి అమ్మడానికి ఆసక్తి లేకపోయినా అధికారంతో మధ్యవర్తులు ద్వారా ఒత్తిడి తీసుకువచ్చి భీమిలి సబ్ రిజిస్టర్ ఆఫీస్ కేంద్రంగా చేసుకుని అనేక లావాదేవీలు చేసుకున్నారని, ఎన్నికలకు ముందు ఆనందపురం మండలం తర్లువాడ వద్ద కొండపై భూములను పరిశీలించేందుకు విజయ్ సాయి రెడ్డి వెళ్లడం నాడు కలకలం సృష్టించిందని, తమ కుమార్తె నిర్మించే విద్యాసంస్థల కోసం వాటిని పరిశీలించినట్లు చర్చ సాగించిందని, ఎంతో విలువైన ఆ ప్రాంత భూములను విజయ్ సాయి రెడ్డి గుప్పెట్లోకి వెళ్లిపోతాయని ప్రజలు ఆందోళన వ్యక్తపరిచారని నాగ జగదీష్ అన్నారు. విశాఖ ని పోర్టు వ్యవహారంలో విజయసాయిరెడ్డి అల్లుడు మెడకు, ఉచ్చు బిగించిందని తెలుసుకున్న నేపథ్యంలో ఈడీ రంగప్రవేశంతో కె.వి. రావు తిరిగి కాకినాడ సి పోర్ట్ ను అప్పగించిన తరువాతే విజయ సాయి రెడ్డి రాజీనామా డ్రామాలాడుతున్నారని, వైసీపీలో చేయకూడని పాపాలన్నీ చేసి, ఇప్పుడు రాజకీయ వైరాగ్యాన్ని ప్రదర్శించి వ్యవసాయం చేసుకుంటానని చెప్పడం చాలా విడ్డూరంగా ఉందని నాగ జగదీష్ వ్యాఖ్యానించారు.

జాతీయ ఓటర్ల దినోత్సవ అవగాహన సదస్సు

విశాలాంధ్ర–నక్కపల్లి: 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో శనివారం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి. శంకర్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవ అవగాహన సదస్సు నిర్వహించారు. ముందుగా విద్యార్థులు కళాశాల నుండి నాలుగు రోడ్ల కూడలి దగ్గర వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు.కళాశాలలో కలెక్టర్ వారి ఆదేశాల మేరకు ఓటు హక్కు ప్రాధాన్యతపై నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆయన బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు అందరి చేత మానవహారం గా నిల్చొని ఓటర్ ప్రతిజ్ఞ చేయడం జరిగింది.. ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపక సిబ్బంది ఎం గోవిందరావు, డాక్టర్ ఎం.రత్న ప్రకాష్, ఎం.వి రామకృష్ణ, డాక్టర్ వి.వి గోపాలకృష్ణ, ఎస్. అశోక్ కుమార్, డాక్టర్ వై. రాజేష్, కె. ప్రభుదాస్ మరియు జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి డాక్టర్ గణేష్ లెక్కల తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కు మనందరి బాధ్యత

ఎంపీడీవో వి.విజయలక్ష్మి

విశాలాంధ్ర– బుచ్చయ్యపేట: ఓటు హక్కు ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆ ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మండల ఎంపీడీవో వి.విజయలక్ష్మి అన్నారు. శనివారం బుచ్చయ్యపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో 15వ ఓటర్ల దినోత్సవం కార్యక్రమాన్ని మండల ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విజయలక్ష్మి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఎన్నికల సమయంలో పారదర్శకంగా ఓటు వేయాలని సూచించారు. ఓటు రాజ్యాంగం మనకు ఇచ్చిన వజ్రాయుధం లాంటిదని ఆ ఓటు యొక్క అవశ్యకతను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. విద్యార్థులకు ఓటు యొక్క అవశ్యకతను వివరించడం ద్వారా వారి తల్లిదండ్రులకు ఓటు వేయించాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉంటుందని తెలిపారు. ఇప్పటికే కొన్ని దేశాలలో సాధారణ పౌరులకు ఓటు కల్పించలేని పరిస్థితుల్లో అక్కడి ప్రభుత్వాలు ఉన్నాయని కానీ భారతదేశంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తున్నారని తెలిపారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నుండి మెయిన్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి ఓటర్లకు ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వి విజయలక్ష్మి, ఈ ఓ పి ఆర్ డి విజయలక్ష్మి, ఏపీఎం రాజబాబు మరియు వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

పెదపూడి లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం!

విశాలాంధ్ర–బుచ్చయ్యపేట:మండలంలోని పెదపూడి గ్రామపంచాయతీ పరిధిలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరం నిర్వహించబడింది. శిబిరంలో రైతులకు సంబంధించిన పశువులకు వ్యాధి నిరోధక టీకాలు, గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు, పాడి పశువులకు మరియు లేగ దూడలకు ఏలిక పాముల మందులు , కోళ్లకు వ్యాధి నిరోధక టీకాలు మరియు పశు గర్భకోశ చికిత్సలు కలిపి 393 జీవులకు ఉచితంగా అందజేసినట్లు పశువైద్యాధికారులు డాక్టర్ జగాది రాము, డాక్టర్ జాహ్నవి తెలిపారు. ఈ కార్యక్రమం ఈనెల 20వ తారీకు నుంచి 30వ తేదీ వరకు మండలంలోని ప్రతి గ్రామంలోనూ వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని అదే విధంగా రైతులకు శాస్త్రీయ యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించి రైతులకు పాల దిగుబడి పై శిక్షణలు ఇస్తామని తెలిపారు. మెలకువలు మరియు పశువులకు దీర్ఘకాలిక వ్యాధులపై రక్త పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ అనంతరం పశువులకు మెరుగైన వైద్యం అందించడమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని దీనిని రైతులు ఉపయోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గోకివాడ కోటేశ్వరరావు, సాగు నీటి సంఘం అధ్యక్షులు ఉండా తాతారావు యాదవ్, టిడిపి నాయకులు దేవర బుల్లిబాబు, లాలం పెద్ది నాయుడు, వైద్య సిబ్బంది సిహెచ్ అప్పలరాజు, టి సునీల్ కుమార్, టి నాగమయ్య,సన్యాసినాయుడు,నానాజీ, శ్రీను తోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

మాకవరపాలెం లో జాతీయ ఓటర్ల దినోత్సవం

విశాలాంధ్ర–మాకవరపాలెం: ఓటు హక్కు అందరి బాధ్యతని డిటి సోమశేఖర్ అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మాకవరపాలెం తహశీల్దార్ కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రీ సర్వే డిటి కృష్ణమూర్తి,ఆర్ ఐ జెట్టి వీరార్జున,సూర్యనారాయణ కుమార్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కొత్త అగ్రహారంలో సామూహిక కుంకుమార్చన, రుద్రాభిషేకం

విశాలాంధ్ర–యస్. రాయవరం : మండలంలోని కొత్త అగ్రహారంలో సామూహిక కుంకుమార్చన జరిగింది. చండీ పూర్వక గాయత్రి మహా యాగం లో భాగంగా ఈనెల 17వ తేదీ నుండి జరుగుతున్న పూజల్లో భాగంగా శనివారం మహిళలు చే కుంకుమార్చన అలాగే హోమం రుద్రాభిషేకం నిర్వహించారు. విశాఖకు చెందిన ఇంద్రగంటి నారాయణ సోమయాజులు పర్యవేక్షణలో వేదమంత్రాలతో పురోహితులు ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా జరుపుతున్నారు ,చుట్టుపక్కల గ్రామాలైన ఎస్ .రాయవరం, లింగరాజుపాలెం, కర్రివానిపాలెం తదితర ప్రాంతాల నుండి భక్తులు వచ్చి తిలకిస్తున్నారు.

నాగవరంలో సీఎస్ఆర్ నిధులతో ఊరచెరువు పునరుద్ధరణ పథకం ప్రారంభం

విశాలాంధ్ర–మునగపాక: మండలంలో నాగవరం గ్రామంలో నీటి వనరుల పునరుద్ధరణ పథకంలో భాగంగా ఏషియన్ పెయింట్స్ సౌజన్యంతో సీఎస్ఆర్ నిధులు రూ. 25లక్షలతో ఊర చెరువు అభివృద్ధి పనులను యలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ శనివారం ప్రారంభించారు. ఏషియన్ పెయింట్స్ లిమిటెడ్,అంబుజా ఫౌండేషన్ ప్రతినిధుల సమక్షంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరశురాం,బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు మళ్ల కాశీశ్వరరావు,తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి మళ్ల వరహా నర్సింగరావు, సర్పంచ్ పాలిపిరి రమణమ్మ, అధికారులు,కూటమి నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. ..

చుక్కపల్లిలో పశు ఆరోగ్య శిబిరం

విశాలాంధ్ర–చీడికాడ: మండలంలోని చుక్కపల్లి గ్రామంలో పశు ఆరోగ్య శిబిరం కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ మజ్జి లక్ష్మమ్మ చేతుల మీదుగా పెయ్యలకు, గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందులు వేశారు ఈసందర్భంగా మాడుగుల సహాయ సంచాలకులు చిట్టినాయుడు 35 గర్భ కోశ చికిత్సలు20 పశువులకు సాధారణ చికిత్సలు చేసారు అలాగే ఈ మండలం గ్రామంలో సర్పంచ్ కసిరెడ్డి శ్రీరామమూర్తి పెయ్యలకు పశువులకు నట్టల నివారణ మందులు అందజేశారు ఈ కార్యక్రమములో ఖండివరం పశువైద్యులు మజ్జి గణేష్ పెదగోగాడ పశువైద్యులు శ్రీ రాఘవమ్మ రైతులు పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

31న అనకాపల్లి నియోజకవర్గ పరిశీలకులుగా ధర్మశ్రీ పరిచయ కార్యక్రమానికి తరలిరండి

జడ్పీటీసి రాంబాబు



విశాలాంధ్ర– బుచ్చయ్యపేట: అనకాపల్లి పార్లమెంట్ నియోజ కవర్గం పరిశీలకులుగా నియమితులైన మాజీ ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ పరిచయ కార్యక్రమం ఈ నెల 31వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు కశింకోట సరోజిని గార్డెన్స్ వద్ద పరిచయ వేదికలో నిర్వహించబడుతుందని ఈ కార్యక్రమానికి బుచ్చయ్యపేట మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా హాజరుకావాలని ఉమ్మడి విశాఖ జిల్లా జడ్పీటీసీ ఫోరం అధ్యక్షులు దొండ రాంబాబు పిలుపునిచ్చారు.

గ్రామాల అభివృద్ధికి సహకరించండి

ఎమ్మెల్యేని కోరిన వైసిపి ఎంపీటీసీలు

విశాలాంధ్ర–మునగపాక: యలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ను అచ్యుతాపురం క్యాంపు కార్యాలయంలో మునగపాక మండల వైయస్సార్ సీపీ ఎంపీటీసీలు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు.గ్రామాల అభివృద్ధి సహకరించాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లు మద్దాల వీరునాయుడు, సూరిశెట్టి రాము,కాంగ్రెస్ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా ప్రభుత్వ పశువైద్య శిబిరాలు

విశాలాంధ్ర–మునగపాక:రైతులకు,పశువుల కాపరులకు కూటమి ప్రభుత్వం అన్ని రకాలుగా సేవలు అందించి ఆదుకుంటుందని గొర్రెల,మేకల పెంపకం దారులు యూనియన్ జిల్లా వైస్ చైర్మన్ సబ్బి శ్రీనివాసరావు అన్నారు.పాటిపల్లి శివారు గొల్లపేట గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవాలు కొనుగోలుకు ప్రభుత్వాల సబ్సిడీ పై రుణాలు రైతులకు మంజూరు చేస్తున్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.జీవాలు మాదిరిగానే ప్రతి రైతు కూడా బీమా చేయించు కోవాలి అని అన్నారు.మండల పశు వైద్య అధికారి డాక్టర్ ప్రదీప్ మాట్లాడుతూ పశువులలో వ్యాధులు,వాటి నివారణ,గొర్రెలు మేకలు జీవాల అభివృద్ధి,సీజనల్ వ్యాధులను అరికట్టడం పై రైతులకు అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పల్లా నన్నారి రావు,ఆడారి భాస్కరావు,పల్లా రమణ,పంచదార్ల పైడయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

గౌతమ పరన ఆధ్వర్యంలో వంద అడుగుల జాతీయజెండా

విశాలాంధ్ర – మునగపాక: గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మేజర్ మునగపాకలో శనివారం వంద అడుగుల జాతీయ జెండాను విద్యార్థులు ప్రధాన పురవీధుల్లో విద్యార్థు లు చేత ఊరేగించారు.భారత్ మాతాకీ జై అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.మునగపాక గౌతమ పఠన మందిరం స్వర్ణోత్సవ వాల్లో భాగంగా వంద అడుగుల జెండాను తయారు చేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్,గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావు, సర్పంచ్ మండల అధ్యక్షుడు ఆడారి గణపతి అచ్చియ్యనాయుడు,మాజీ పీఏసీఎస్ చైర్మన్ కోపల్లె రామ్మోహనరావు,ఆడారి కాశీబాబు,మొల్లేటి సత్యనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షులు దాడి శివ,మళ్ల రామకోటినాయుడు,వెలగా,శ్రీనివాసరావు,శాఖ గ్రంథాలయాధికారి ఎర్రీ రమణ, గౌతమ పఠన మందిరం కమిటీ సభ్యులు మారిశెట్టి అప్పారావు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వాడ్రాపల్లి సర్పంచ్ నూకరాజుని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కన్నబాబు

విశాలాంధ్ర – మునగపాక: యలమంచిలి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు యు.వి రమణమూర్తి రాజు (కన్నబాబు) మునగపాక మండలం వాడ్రాపల్లి గ్రామ సర్పంచ్ నూకరాజుని పరామర్శించి ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పెంటకోట సోమ సత్యనారాయణ, దువ్వూతుర్రు గ్రామ సర్పంచ్ దేశంశెట్టి శంకర్రావు,ఎంపీటీసీ బొడమర్తి గణేష్,పిల్లి అప్పారావు, గొల్లలపాలెం వైసిపి నాయకులు రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.